ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 20
సంచిక : 20
పేజీలు : 3
ఆదివారం, ఆగస్టు17, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## సీఎం పర్యటన విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టి మీడియా, ఆగస్టు 16,చంద్రుగొండ**
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం మిగతా 3లో

# మున్నేరు.. టెన్షన్

- అప్రమత్తంగా ఉండాలి
- పునరావాస కేంద్రాల ఏర్పాటు
- 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టి మీడియా, ఆగస్టు 16,ఖమ్మం బ్యూరో** :ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని



తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్డిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని మిగతా 3లో



## ఖమ్మానికి వరద ముప్పు

**-మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**టి మీడియా, ఆగస్టు 16,ఖమ్మం**
:నగరం మధ్య నుంచి ప్రవహించే మున్నేరు నదికి వరద ముప్పు పొంచి ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. శనివారం రాత్రి 6.47 గంటల ప్రాంతంలో ఈమేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. మున్నేరు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద ముప్పు పొంచి ఉందని, జిల్లా ఉన్నతాధికారులు అలర్ట్ గా ఉండాలన్నారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు నీటి మట్టం 14.75 అడుగుల మేర ప్రవహిస్తోందన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ముందుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, మున్నేరు పరీవాహక ప్రాంతంలోని 12 మున్సిపల్ డివిజన్లలో ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ను, ఉన్నతాధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.

## హామీలను అమలు చేయాలి

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి** 3లో



# మణుగూరులో ఇడి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

- ఓసిలో బొగ్గు ఉత్పత్తిని పరిశీలన

**టి మీడియా, ఆగస్టు 16,పినపాక ప్రతినిధి:**
సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న తమ అధికార పర్యటనలో భాగంగా శనివారం జిఎం దుర్గం రామచందర్ తో కలసి మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగాఓసి -2, ఓసి-4, మణుగూరు ఓసి గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఓసి-2, ఓసి-4 గనుల యందు క్రషర్ల దగ్గర ఉత్పత్తి జరుగుతున్న బొగ్గును పరిశీలించారు. అనంతరం కేసిహెచ్‌పి వద్ద గల బంకర్ నందు రవాణా జరుగుతున్న బొగ్గు నాణ్యతను పరిశీలించారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయుటకు సరియైన చర్యలు తీసుకొనవలసినదిగా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత మరియు రవాణా పై సంబంధిత అధికారులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న మాట్లాడుతూ, 2025-26 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో, రక్షణ పరిధిలో పని చేస్తూ అధికోత్పత్తికి పాటు పడాలన్నారు. యంత్ర సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని యంత్ర సామర్థ్యంతో పాటు శ్రమ శక్తిని ఉపయోగించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకటన పెంపొందించాలని, దీనితో పాటు నిర్దేశిత 8 గంటల పనిని పూర్తి స్థాయిలో సద్వినియోగపరిచి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడేలా చూసి సంస్థ పురోభివృద్ధికి సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సూచించారు. సింగరేణి బొగ్గు ధర కంటే కోల్ ఇండియాలో తక్కువ ధరకు బొగ్గు లభిస్తునందున సింగరేణి బొగ్గును తీసుకొనడానికి వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు. వినియోగదారులు తక్కువ ధరకు ఎక్కువ క్వాలిటీ బొగ్గును కోరుకుంటున్నారని, నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసి వినియోగదారులకు తక్కువ ధరకు రవాణా చేయడానికి ఉద్యోగులందరు కృషి చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం(క్వాలిటీ), కొత్తగూడెం రీజియన్ జె.



వెంకట రమణ , ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాసచారి , ఏజెంట్ కొండాపురం వీరభద్రరావు , పిఓ %-% ఎంఎన్‌జిఓసి చంద్రశేఖర్ , ఏజిఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు , ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు , డిజిఎం(పర్సనల్) ఎస్. రమేశ్ , డిజిఎం (ఈడి), కార్పొరేట్ సురేందర్ రాజు , డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డిజిఎం(కేసిహెచ్‌పి) మధన్ నాయక్ , డిజిఎం(ఫైనాన్స్) ఎం. అనురాధ, ప్రాజెక్టు మేనేజర్ సౌరభ్ సుమన్ , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు , ఎస్ఈ(క్వాలిటీ) నాగ రమేశ్ , పికేఓసి సర్వే అధికారి ఎల్. దయాకర్ , ఇతర ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉధృతంగా పొంగిపొర్లుతున్న బుగ్గ వాగు

- **రాకపోకలకు అంతరాయం**

**టీ మీడియా, ఆగస్టు 16, కామేపల్లి:**
మండలంలో కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి బుగ్గ వాగు బిడ్జిపై వర్షపు నీరు పొంగి ప్రవహించడంతో గ్రామానికి గురువారం ఉదయం నుంచి రాకపోక లు నిలిచిపోయాయి. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు బుగ్గ వాగు ఉధృ తంగా ప్రవహించడంతో కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి రాకపోకలు నిలిచిపో యాయి. ఆదివారం ఉదయం ఐదు అడుగులు మేర నీరు బిడ్జిపై ప్రవహించడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు, పోలీ సులు, పంచాయతీ సిబ్బంది తో పాటు పలువురు సిబ్బందిని వాగువద్ద ప్రవహిస్తోంది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది బుగ్గ వాగు వద్ద పహారా కాస్తున్నారు. ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పొలాలకు వెళ్లేందుకు దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మిగితా గ్రామాలకు చెందిన ప్రజలు కొత్త లింగాల గ్రామంల మీదగా వెళ్లకుండా నిలిపివేశారు. సింగరేణి సీఐ తిరుపతి రెడ్డి కామేపల్లి ఎస్ఐ సాయికుమార్ వాగు దగ్గరకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.



## రహదారిపై నాటు వేసి నిరసన

**టి మీడియా, ఆగస్టు 16, పినపాక ప్రతినిధి:** పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు, బూర్గంపాడు మండలంలోని సారపాక నుండి ఇరవెండి వెళ్లే రహదారి పూర్తిగా బురదమయమైందని, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడంలేదని నిరసిస్తూ, శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రహదారిపై నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రహదారి గోతులు పడి వాహనదారులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గోతులలో అనేకమంది కిందపడి గాయాల పాలయ్యారని, వెంటనే రహదారి మరమ్మతు పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్.కె అబిదా, కవులూరి నాగమణి, స్వరూప, ఐశ్వర్య, బోళ్ళ ధర్మ, నరసింహారావు, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన గ్రామాల్లో పర్యటించిన తహసిల్దార్

**టి మీడియా, ఆగస్టు 16, పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల పరిధిలోని గొందిగూడెం కొత్తూరు, ఎలకలగూడెం, వేములూరు, మనుబోతుల గూడెం గిరిజన గ్రామాల్లో శనివారం అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా గొందిగూడెం కొత్తూరు ఎలకలగూడెం గ్రామాల మధ్యలో తుఫాన్ ప్రభావం మూలంగా పొంగి ప్రవహిస్తున్న ఇసుకవాగు వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావం మూలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని, గిరిజన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పొంగి ప్రవహించే వాగులను దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం శనివారం రాత్రి వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో ఇసుక వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందన్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం తుఫాన్ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉన్న దృష్ట్యా వాగులు వంకల పరివాహక ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు.

# స్మార్ట్ కిడ్జ్ లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- **శోభాయమానంగా అలంకరించిన బృందావనం**
- **చిన్ని కృష్ణుడు,రాధా,గోపికల వేషధారణలో చిన్నారులు.**

**టి మీడియా, ఆగస్టు 16, ఖమ్మం:**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్ ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివేశాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా,ఉత్సాహంగా నిర్వహించారు.శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్ల చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. పాఠశాలను చిన్ని కృష్ణుల పాదముద్రలతో, రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధనలు తెలిపిన భగవద్గీత ద్వారా సమాజ తీరు తెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. శ్రీకృష్ణుడు పురాణ కాలంలో నిర్వహించిన పద్ధతులు నేటి సమాజాన్ని సంపూర్ణంగా మార్చివేసే విధంగా ఉన్నాయన్నారు.ప్రతి గృహంలో చిన్ని కృష్ణుడి పద్ధతులలో చిన్నారులు చేసే అల్లరి పనులను



చూసి తల్లిదండ్రులు మురిసిపోవడం సహజంగా జరుగుతూనే ఉందన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాలతో పాటు చదువులలో ఉత్తమంగా రాణించేలా తమ పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రధాన రోడ్డుపై కూలిన భారీ వృక్షం

**టి మీడియా, ఆగస్టు 16, బోనకల్లు :**
బోనకల్లు మండలం వైరా- జగ్గయ్యపేట ప్రధాన రోడ్డు మార్గంలోని రావినూతల %-% జానకిపురం గ్రామాల మధ్య శనివారం భారీ మర్రి చెట్టు రోడ్డుపై కూలింది. ఎన్నో ఏళ్లుగా పెద్ద పెద్ద ఊడలతో ఉన్న మర్రిచెట్టు ఒక్కసారిగా రోడ్డుపై పడిపోవడంతో రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. భారీ వృక్షం రోడ్డుపై పడే సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది. వైరా జగ్గయ్యపేట ప్రధాన రోడ్డు మార్గం కావడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలిసిన స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్న తన సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకుని రోడ్డుపై పడి ఉన్న వృక్షాన్ని ప్రొక్లైన్ ద్వారా తొలగించారు. దీంతో వాహనదారులు యధావిధిగా రాకపోకలు సాగించారు.

## పొంగి ప్రవహిస్తున్న ఇసుకవాగు

**టి మీడియా, ఆగస్టు 16, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండలంలోని గొందిగూడెం, ఎలకలగూడెం, గొందిగూడెం కొత్తూరు, ఎగువ ప్రాంతాలలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు ఇసుక వాగు పొంగి ప్రవహిస్తోంది. ఇసుకవాగుపై వంతెన నిర్మించినప్పటికీ, వరద అధికంగా ఉండటంతో, వంతెన పైనుండి వరద నీరు ప్రవహిస్తుంది. శనివారం ఉదయం వరద విషయం తెలుసుకున్న సీఐ జి అశోక్ రెడ్డి ఇసుక వాగును సందర్శించారు. ప్రజలు వాగును దాటకుండా ఉండేందుకు ఇరువైపులా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు.

**టీ మీడియా,ఆగస్టు 16,కామేపల్లి:**



కామేపల్లిలోని సద్గురు మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా మందిరంలో రుక్మిణి సహిత రాధాకృష్ణుల ఉత్సవమూర్తులకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు కృష్ణం వందే జగద్గురు అంటూ భక్తులు నామస్మరణ చేస్తుండగా కళ్యాణి జరిపారు జగద్గురు అయిన రాధాకృష్ణ కళ్యాణాన్ని విశిష్టతలు తుంగతుర్తి సాయి రామకృష్ణ వివరిస్తూ కళ్యాణి అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ ఉష అర్చకులు నరసింహ శర్మ నాగభూషణరావు కేశగారి నాగయ్య శ్రీనివాస్ సైదులు మనోజ్ బ్రహ్మం మోసం కృష్ణమూర్తి రమేష్ నాగేష్ సందీప్ వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు సాయంత్రం గుడ్లు కొట్టే కార్యక్రమంలో %ష%యువతి యువకులు చిన్నారులు పెద్దలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.



## బుగ్గ వాగు ఉధృతి

- **పేరుపల్లి డబుల్ బెడ్‌రూమ్ వాసుల దుస్థితి**

**టీ మీడియా,ఆగస్టు16,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం పేరుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల జీవితాలు వరదలతో అల్లకల్లోలంగా మారాయి. బుగ్గ వాగు పొంగిన ప్రతిసారి ఈ కాలనీ వాసులు కట్టుబట్టలతో బయటకు వెళ్లి తాత్కాలిక ఆశ్రయాలు వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ప్రతి సారి సమస్య వస్తే అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి ఫోటోలు దిగడమే తప్ప పరిష్కారానికి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు, వరదల కారణంగా పెంపుడు కోళ్లు, చిన్నచిన్న ఆస్తులు కొట్టుకుపోతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారి మాకు ఇదే పరిస్థితి.. అధికారులు మాటలు మాత్రమే చెబుతున్నారు. కానీ ఒక శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం ఎవరు చేయడం లేదు అని వాసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖలు మేల్కొని శాశ్వత పరిష్కారం, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయాలి

చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం..



## 4న పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

### -విజేతలకు పురస్కారాలు

### -బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ

**టి మీడియా, ఆగస్టు 16,ఖమ్మం:** ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్లో పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, పురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో పురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. 'మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు.కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.



## ముందస్తు చర్యలు చేపట్టని ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి

**టి మీడియా, ఆగస్టు 16,వైరా :** నియోజకవర్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పగిడేరు వాగు, నిమ్మ వాగుల ప్రవాహాన్ని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి శనివారం పరిశీలించారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సమీప గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ వరదల కారణంగా ఆ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి వారికి ఫోన్ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత వైద్య అధికారులతో మాట్లాడి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఈ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నందున, బ్రిడ్జి నిర్మించాలని అధికారులను కోరారు.రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువల్ల ముంపు గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గత మూడు, నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా మంత్రులు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం పట్ల వైరా నియోజకవర్గ ప్రజలపై వారికి ఉన్న శ్రద్ధను తెలియజేస్తోందన్నారు. సమస్య ముందుగానే దాన్ని ఎలా పరిష్కరించాలో ఆలోచించని విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆమె విమర్శించారు.

### మున్నేరు...

అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

• **ఆరుగురి అరెస్ట్**

**టి మీడియా, ఆగస్టు 16, సూర్యాపేట:** కోదాడలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంను సీసీఎస్ పోలీసులు ఛేదించారు. కోదాడ కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ కె.నరసింహ చెప్పారు. మొత్తం 44 చెక్కులకు 38 చెక్కులను ముఠా విత్ డ్రా చేసినట్లు పేర్కొన్నారు. ఇంకో ఆరు చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితుల నుంచి రూ.9 లక్షల 30 వేల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఆరోగ్య సమస్యలతో సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకున్న బాధితుల వివరాలు మార్చేసిన ముఠా ఆ డబ్బులను వేరే ఖాతాలకు మళ్లించి నొక్కేసిందని ఎస్పీ నరసింహ వివరించారు. గత కొంతకాలంగా సదరు ముఠా పలువురి సీఎంఆర్ఎఫ్ నిధులను కాజేస్తుందని గుర్తించారు. ఈ క్రమంలో కోదాడ నియోజక వర్గానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అయితే సీఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజాప్రతినిధి కార్యాలయానికి చేరుకుంటాయి. అయితే వీటిని ఆయన కింద పనిచేసే సిబ్బంది పంపిణీ చేస్తామని చెప్పి తీసుకుంటుంది. ఆ తర్వాత అప్లై చేసుకున్నవారిని కాదని ఇంటి పేరుకు దగ్గరగా పోలి ఉన్న వ్యక్తుల అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్ మార్చి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా తమకు చెందిన ముఠాలోని ఓ వ్యక్తి ఖాతాలోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ముఠా.. గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు డ్రా చేసుకుని వాటాలు పంచుకుంటున్నట్లు విచారణలో వెలుగుచూసిందని ఎస్పీ నరసింహ వివరించారు.సూర్యాపేట: కోదాడలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంను సీసీఎస్ పోలీసులు ఛేదించారు. కోదాడ కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ కె.నరసింహ చెప్పారు. మొత్తం 44 చెక్కులకు 38 చెక్కులను ముఠా విత్ డ్రా చేసినట్లు పేర్కొన్నారు. ఇంకో ఆరు చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితుల నుంచి రూ.9 లక్షల 30 వేల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఆరోగ్య సమస్యలతో సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకున్న బాధితుల వివరాలు మార్చేసిన ముఠా ఆ డబ్బులను వేరే ఖాతాలకు మళ్లించి నొక్కేసిందని ఎస్పీ నరసింహ వివరించారు. గత కొంతకాలంగా సదరు ముఠా



పలువురి సీఎంఆర్ఎఫ్ నిధులను కాజేస్తుందని గుర్తించారు. ఈ క్రమంలో కోదాడ నియోజక వర్గానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అయితే సీఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజాప్రతినిధి కార్యాలయానికి చేరుకుంటాయి. అయితే వీటిని ఆయన కింద పనిచేసే సిబ్బంది పంపిణీ చేస్తామని చెప్పి తీసుకుంటుంది. ఆ తర్వాత అప్లై చేసుకున్నవారిని కాదని ఇంటి పేరుకు దగ్గరగా పోలి ఉన్న వ్యక్తుల అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్ మార్చి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా తమకు చెందిన ముఠాలోని ఓ వ్యక్తి ఖాతాలోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ముఠా.. గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు డ్రా చేసుకుని వాటాలు పంచుకుంటున్నట్లు విచారణలో వెలుగుచూసిందని ఎస్పీ నరసింహ వివరించారు.

## మున్నేరు పరిసర ప్రాంతాల్లో గస్తీ

• **సీఐ ముష్కరాజ్**




**టి మీడియా, ఆగస్టు 16,ఖమ్మం రూరల్:** ఎగువన కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వాగులో వరద ప్రభావం పెరిగినందున పరిసర ప్రాంతాల్లో పటిష్ట గస్తీ ఏర్పాటు చేసినట్లు ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని మున్నేరు పరిసర ప్రాంతాలను సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు మున్నేరు సమీపంలోని లోతట్టు ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి, ప్రజలెవరూ అటువైపు రాకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వరద తీవ్రత మరింత పెరిగితే ఆయా ప్రదేశాల్లో భారీకేడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## హామీలను అమలు చేయాలి

### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**టి మీడియా, ఆగస్టు 16,పెన్‌పహాడ్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం పెన్‌పహాడ్ మండలం బ్రిడ్జి అన్నారం గ్రామంలోని జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసి మాట్లాడారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేయకుండా, చేసినం అని దొంగ లెక్కలు చెబుతూ రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతు భరోసా అమలు, మహిళలకు రూ.2,500, వృద్ధులకు పింఛన్లు పెంచకుండా మోసం చేసారన్నారు.కాళేశ్వరం ద్వారా మండలానికి నీళ్ల విడుదల చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. హామీల అమలులో ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తా అని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పరని, సంక్షేమ పథకాలకు ఆంక్షలు విధిస్తూ లబ్ధిదారులను తగ్గించే కుట్రలను చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవ్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకి రాంరెడ్డి, తాసీల్దార్ లాలూ నాయక్, ఎంపీడీఓ జానయ్య, తూముల సురేశ్ రావు, మాజీ ఎంపీపీ నెమ్మది భిక్షం, ఆర్ఐ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.





## రెడ్ అలర్ట్‌లో భద్రాద్రి కొత్తగూడెం

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

**టి మీడియా, ఆగస్టు 16,భద్రాద్రి కొత్తగూడెం :** వాతావరణ శాఖ తెలిపినట్లుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బందిప్రజలకుసమాచారాన్నిచేరవేయాలనిఆదేశించారు.రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం ఏ పాల్వంచ08744-24195093929 19743 (వాట్సప్),సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం08743-23244493479 10737 (వాట్సప్),ఐ టి డీ ఏ, భద్రాచలం: 79952 68352జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం, కోరారు.

## ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకొని తీరుతాం

**టి మీడియా, ఆగస్టు 16,జూలూరుపాడు**

అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, లేని పక్షంలో ఆదివారం జరిగే ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకొని తీరుతామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ హెచ్చరించారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జూలూరుపాడులో గార్లపాటి వెంకటి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో లబ్ధిదారులను ప్రభుత్వం విస్మరించిందని, అర్హులను పక్కనపెట్టి అనర్హులను ఎంపిక చేసిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ఆటహాసంగా ప్రారంభం చేసి ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు ఇవ్వకుండా ఇప్పటికే పట్టా భూములు ఉన్నవాళ్లకి ట్రాక్టర్ యజమానులకు ఎంపిక చేసిందని ఆరోపించారు. గ్రామాల్లో ఇతర పార్టీల్లో నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు పద్దం సుగుణ, మాలోత్ రాములు, దరావత్ రమేష్, బానోత్ మధు, రాచబంటి కోటేశ్వరరావు రెడ్డి, బోయన గోవిందు, బోడ అభిమిత్ర, తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.